## క్లుప్తంగా

### మార్కెట్ యార్డు చైర్మన్‌పై టీడీపీ వర్గీయుల దాడి



నాదెండ్ల: చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డిపై టీడీపీ నాయకులు దాడికి పాల్పడ్డారు. ఈ మేరకు ఆయన సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. చీఫ్ ఏజెంట్‌గా ఉన్నానని, ఈ క్రమంలో మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో సాతులూరులో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ తన వర్గీయులపై కర్రలు, రాళ్ళు తీసుకుని దాడికి దిగాడన్నారు. కక్షతోనే హత్యాయత్నానికి పాల్పడ్డారని పోలీలకు తెలిపారు.

### కొద్దిరోజులు ఆగు.. నీ సంగతి చూస్తా !



నాదెండ్ల: బుక్కాపురం పోలింగ్ బూత్‌లో టీడీపీ నాయకుడు మల్లెల రాజేష్‌నాయుడు హల్‌చల్ చేశాడు. 48వ పోలింగ్ బూత్‌లో తూబాడు గ్రామ శివారు రాజుగారిపాలెం గ్రామ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకుంటారు. రాజుగారిపాలెం గ్రామానికి చెందిన దాట్ల విక్రమరాజు ఈ బూత్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోలింగ్ ఏజెంట్‌గా ఉన్నాడు. మధ్యాహ్న సమయంలో విక్రమరాజు పోలింగ్ బూత్ నుండి బయటకు వచ్చాడు. ఈ సమయంలో కొందరు టీడీపీ నేతలు అతన్ని దుర్భాషలాడి హెచ్చరికలు చేశారు. కొద్దిసేపటికి రాజేష్‌నాయుడు తన అనుచరులతో చేరుకుని పోలింగ్ బూత్‌లోకి చొరబడి హడావుడి చేశాడు. అక్కడకు వచ్చిన ఎస్సై జె బలరామ్‌రెడ్డిపై సైతం తీవ్రస్థాయిలో బెదిరింపులకు పాల్పడ్డాడు. టీడీపీ ప్రభుత్వం రాగానే నీ సంగతి చూస్తానంటూ కేకలు వేసి దౌర్జన్యం చేశాడు.

# నరసరావుపేటలో ఉద్రిక్తతల నడుమ పోలింగ్

- ప్రశాంతతను చెడగొట్టిన టీడీపీ అభ్యర్థి అరవిందబాబు
- కొన్ని చోట్ల ఈవీఎంలు, వీవీ ప్యాడ్లు మొరాయింపు
- ఎన్నికల సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: నియోజకవర్గంలో ఎన్నికల పోలింగ్ చెదురు, మదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ సాయంత్రం 5గంటలకు 71.55శాతం జరిగినట్లు అధికారులు తెలియచేశారు. పట్టణంలో వైఎస్సార్‌సీపీ వర్గీయులపై టీడీపీ వర్గీయులు చేసిన హింసాత్మక దాడితో ప్రశాంత వాతావరణానికి చెక్ పడింది. ఈ దాడిలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మామ, కారు డ్రైవర్, మరో యువకుడు గాయపడ్డాడు. ఎమ్మెల్యేపై రాళ్లదాడి చేశారు. ఇంటి ముందున్న కార్ల అద్దాలను పగులకొట్టి హాస్పిటల్‌పైకి రాళ్లు రువ్వటంతో అద్దాలు ధ్వంసమయ్యాయి. వీరిని చెదరగొట్టేందుకు పోలీసులు వాయు గోళాలను ప్రయోగించారు. కాగా, పోలింగ్ కొన్ని బూత్‌లలో మినహా అన్నిచోట్ల ఉదయం ఏడుగంటలకే ప్రారంభమైంది. కొన్ని బూత్‌లలో ఈవీఎంలు, వీవీ ప్యాడ్‌లు మొరాయించాయి. మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలోని 128వ బూత్‌లో గంటలేటుగా పోలింగ్ ప్రారంభం కావటంతో ఓటర్లు విసుగుచెందారు. అలాగే రామిరెడ్డిపేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలోని 139వ బూత్, సత్తెనపల్లిరోడ్డులోని గిరిజన ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన 194వ బూత్‌లలో గంటలేటుగా పోలింగ్ ప్రారంభమైంది. ఉదయమే ఓటువేసేందుకు పెద్దఎత్తున ఓటర్లు బారులు తీరటంతో క్యూలు కొండవీడు చాంతాడంత అనిపించాయి. అయితే మధ్యాహ్నం 2గంటలకల్లా చాలా బూత్‌లలో ఓటు వేసేందుకు ఓటర్లు కనుమరుగయ్యారు. అయితే మధ్యాహ్నం 3గంటల నుంచి క్యూలలో ఓటర్లు కన్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పలు పోలింగ్ బూతులను పరిశీలించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. అలాగే జిల్లా ఎన్నికల అధికారి ఎల్.శివశంకర్, జిల్లా ఎస్పీ బిందుమాధవ్, రిటర్నింగ్ అధికారి పి.సరోజని పలు బూత్‌లను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

**ఎన్నాళ్లో వేచిన ఉదయం**

నరసరావుపేట రూరల్: సార్వత్రిక ఎన్నికలు ఉద్రిక్త



రామిరెడ్డిపేట శ్రీ ప్రకాశం మున్సిపల్ స్కూలులో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

పరిస్థితుల నడుమ ప్రశాంతంగా ముగిసాయి. సోమవారం ఉదయం చిరుజల్లులు పడటంతో వాతావరణం చల్లబడింది. దీంతో పోలింగ్ ప్రారంభానికి ముందు ఉదయం 6 గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలిరావడంతో క్యూలైన్‌లు కిక్కిరి



ఓటు వేసేందుకు వచ్చిన అనారోగ్యవంతులను వీల్‌చైర్‌లో తీసుకెళుతున్న సిబ్బంది, బంధువులు

శాయి. ములకలూరు, అల్లూరివారిపాలెం, ఇక్కుర్రు, జొన్నలగడ్డతో పలు గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. అల్లూరివారిపాలెంలో మహిళలు అధిక సంఖ్యలో రావడంతో క్యూలైన్ మెయిన్‌రోడ్డు మీదకు చేరుకుంది. సమస్యాత్మక గ్రామాలైన యల్లమంద, ఉప్పలపాడులో పటిష్ట బందోస్తు ఏర్పాటుచేశారు. రెండు దశాబ్దాల తర్వాత తమ ఓటు హక్కు వినియోగించుకున్నామని యల్లమందకు చెందిన ఓటర్లు తెలిపారు. మధ్యాహ్నం ఎండ వేడిమి కారణంగా పోలింగ్ కొంత మందగించింది. సాయంత్రం 4 తరువాత ఓటర్లు కేంద్రాలకు తరలివచ్చారు. దీంతో సాయంత్రం 6గంటల లోపు పోలింగ్ కేంద్రంలోకి వచ్చిన వారికి ఓటు వేసే హక్కును కల్పించారు. కేసానుపల్లి, జొన్నలగడ్డ, అల్లూరివారిపాలెం తదితర గ్రామాల్లో రాత్రి 8గంటల వరకు పోలింగ్ కొనసాగింది.



మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలోని బూత్‌లో ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు

**పమిడిపాడులో ఉద్రిక్తత..**

సమస్యాత్మక గ్రామమైన పమిడిపాడులో టీడీపీ, జనసేన కార్యకర్తలు రెచ్చిపోయారు. వైఎస్సార్‌సీపీ ఓటర్లను పోలింగ్ కేంద్రానికి రాకుండా అడ్డుకునేందుకు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. కూటమి యథేచ్ఛగా పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించి వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు బయటకు వెళ్లాలని బెదిరింపులకు దిగారు. కూటమి నాయకులు బెదిరింపులకు లొంగని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తమఓటు హక్కును వినియోగించుకోవడంతో దాడులకు తెగబడ్డారు. కర్రలు, రాళ్లు, రాడ్‌లతో పదుల సంఖ్యలో కూటమి కార్యకర్తలు జరిపిన దాడిలో పలువురికి గాయాలయ్యాయి. షేక్ బాబు అనే వైఎస్సార్‌సీపీ కార్యకర్త తలకు తీవ్రగాయమైంది.



పమిడిపాడు టీడీపీ,జనసేన కార్యకర్తల దాడిలో గాయపడ్డ వైఎస్సార్‌సీపీ కార్యకర్త షేక్ బాబు



సమయం ముగియటంతో రామిరెడ్డిపేటలోని స్కూలులోని తలుపులు మూసిన దృశ్యం

**దొండపాడులో ఎంపీ లావు హల్‌చల్..**

ప్రశాంతంగా పోలింగ్ జరుగుతున్న దొండపాడులో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హల్‌చల్ చేసి ఉద్రిక్త పరిస్థితులు సృష్టించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోకి వచ్చిన ఆయన వైఎస్సార్‌సీపీ ఏజెంట్ల పట్ల దురుసుగా ప్రవర్తించారు. పోలింగ్ కేంద్రం నుంచి బయటకు వెళ్లాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని పరుష పదజాలంతో హెచ్చరించారు. ఎంపీ లావు పోలింగ్ కేంద్రంలోకి రావడంతో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. గో బ్యాక్ లావు అంటూ స్థానిక మహిళలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. మహిళల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురు కావడంతో పోలింగ్ కేంద్రం నుంచి లావు పలాయనం చిత్తగించారు.

**రొంపిచర్లలో...**

రొంపిచర్ల: మండలంలో సోమవారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ చెదురుమదురు సంఘటనల మినహా ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్దకు ఓట్లు వేసేందుకు బారులు తీరారు. పోలింగ్ ప్రారంభం కాగానే కొత్తపల్లి గ్రామంలోని 4 నెంబర్ పోలింగ్ బూత్‌లో ఈవీఎంలు పనిచేయకపోవటంతో అక్కడ పోలింగ్ 2 గంటలు ఆలస్యంగా ప్రారంభం అయ్యింది. అలాగే అలవాల, గోగులపాడు, సంతగుడిపాడు మరి కొన్ని గ్రామాల్లో కూడా పోలింగ్ కేంద్రాల వద్ద సాయంత్రం 7 గంటల సమయంలో క్యూలైన్లు ఉన్నాయి. మండలంలో 35 శాతం పోలింగ్ మధ్యాహ్నం వరకు జరగగా, సాయంత్రం 5 గంటలకు 76.58 శాతం పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు.

**ఓటు హక్కు వినియోగించుకున డాక్టర్ గోపిరెడ్డి**

నరసరావుపేట: నరసరావుపేట ఎమ్మెల్యేగా తాను అత్యంత భారీ మెజార్టీతో గెలువబోతున్నానని



సత్తెనపల్లిరోడ్డు ఎస్‌టీ స్కూలు ఆవరణలో కేంద్రంలో ఓటువేసేందుకు నిల్చున్న ఓటర్లు



గోగులపాడు ఎస్సీ కాలనీలో పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన మహిళా ఓటర్లు



జొన్నలగడ్డలో వేచి ఉన్న మహిళలు

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మూడోవార్డులోని సిల్మాన్ స్కూలులో తన భార్య డాక్టర్ సుష్మితారెడ్డి, తన కుమారుడు, కుమార్తెతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు.



డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆస్పత్రి అద్దాలు పగులగొట్టిన టీడీపీ మూకలు

# ఈవీఎంలలో భద్రంగా ఓటర్ల తీర్పు

### చిలకలూరిపేటలో ఓటర్లతో పోలింగ్ కేంద్రాలు కిటకిట



చిలకలూరిపేటలో ఓటు వేసేందుకు కుటుంబ సభ్యుల సాయంతో వస్తున్న వృద్ధుడు

చిలకలూరిపేట: పలు గ్రామాల్లో టీడీపీ కవ్వింపు చర్యలు, అక్కడక్కడా మొరాయించిన ఈవీఎంలు, చెదురుముదురు సంఘటనల నడుమ సార్వత్రిక ఎన్నికలు సోమవారం కొనసాగాయి. ఉదయం ఏడు గంటల పోలింగ్ ప్రారంభం కావల్సి ఉండగా జనం ఉదయం ఆరు గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం ప్రారంభించారు. మాక్ పోలింగ్ ప్రక్రియ అక్కడక్కడా ఆలస్యం కావటంతో పలుచోట్ల ఉదయం 7.30 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. నియోజవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన 241 పోలింగ్ కేంద్రాలకు ఉదయం ఏడు గంటలలోపే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఉదయం 9 గంటల సమయానికే 10.02 శాతం, 11 గంటలకు 18 శాతం ఓటింగ్ నమోదైంది. మధ్యాహ్నం ఒంటి గంటకు సమయానికి 39.20 శాతం, 3 గంటలకు 61.80 శాతం నమోదుకాగా, సాయంత్రం 5 గంటలకు 71.87 శాతం నమోదైంది. పోలింగ్ ముగిసే సమయం 6 గంటల సమయానికి పట్టణంతో పాటు పలు గ్రామాల్లో క్యూలో నిలిచి ఉన్న వారి కోసం ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. నియోజవర్గంలో మొత్తం 2,26,646 ఓటర్లు ఉంటే అందులో పురుషులు 1,08,392 కాగా, మహిళలు 1,18,205, ఇతరులు 49 మంది ఉన్నారు. ఓటింగ్‌లో మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం తీవ్రమైన ఎండ, ఉక్కపోత ఉన్నా లెక్క చేయకుండా ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం ఒక్కసారిగా వర్షం కురవడంతో క్యూలైన్లలో ఉన్న ఓటర్లకు కొంత అసౌకర్యం ఏర్పడింది. వర్షం తగ్గాక భారీగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలిరావడం విశేషం. ముఖ్యంగా మహిళా ఓటర్లు పురుష ఓటర్ల కన్నా ఎక్కువ స్థాయిలో పోలింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు.

**సరైన వ్యూహం, ప్రణాళికతో ముందడుగు**

పలు పోలింగ్ కేంద్రాల వద్ద టీడీపీ నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి అనేక ఎత్తులు వేశారు. పలుకేంద్రాల వద్ద ఓటర్లకు నగదు పంపిణీ చేసేందుకు ప్రయత్నించారు. చిలకలూరిపేట అసెంబ్లీ అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ మర్రిరాజశేఖర్ నియోజవర్గంలో విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించా రు. వీరికి నియోజకవర్గ నలుమూలల నుంచి విశేష ఆదరణ లభించింది. నూతన ఓటర్లు,యువత, మహిళలు పోలింగ్‌లో చురుగ్గా పాల్గొనటం వైఎస్సార్ సీపీకి కలిసివచ్చే అంశంగా భావిస్తున్నారు. ముఖ్యంగా ఎన్నికల ప్రచారం చివరి రోజు వైఎస్సార్ సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిలకలూరిపేటలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు లభించిన ఆదరణ ప్రత్యర్థి పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తించగా, వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో ద్విగుణీకృత ఉత్సాహం నింపింది.



చందవరంలో క్యూలైనులో భారీగా నిల్చున్న ఓటర్లు



చిలకలూరిపేటలో క్యూలో భారీగా ఓటర్లు

**యడ్లపాడులో...**

యడ్లపాడు: మండలంలో 4వ విడత సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ కొద్దిపాటి వివాదాలు తప్ప ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాల్సిన పోలింగ్ నిర్వహణకు అరగంట ముందుగానే కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీయడం విశేషం. ప్రధానంగా గత ఎన్నికల కంటే ఓటర్లలో చైతన్యం విల్లివిరిసింది. పోలింగ్ సరళి ఆలస్యం కావడంతో సాయంత్రం 6 గంటల తర్వాత కూడా పోలింగ్ నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. కొండవీడు ఎంపీయూపీ స్కూల్‌లోని 59, సొలస గ్రామంలోని 67, వంకాయలపాడు జడ్పీ హైస్కూల్ 75, బోయపాలెం ఆర్‌సీఎం స్కూల్ 80, ఉన్నవ జడ్పీ హైస్కూల్‌లోని 81, 84, జాలాది ఎంపీపీఎస్ స్కూల్‌లోని 106 నంబర్ పోలింగ్ కేంద్రాల్లోని యంత్రాలు సాంకేతిక లోపం కారణంగా పనిచేయలేదు. దీంతో అధికారులు నిపుణులను పిలిపించి వాటిని సరిచేసేందుకు దాదాపు గంటన్నర నుంచి రెండు గంటల వరకు ఓటింగ్ నిలిచిపోయింది. యడ్లపాడు గ్రామంలోని లూథరన్ ఉన్నత పాఠశాల 93వ పోలింగ్ కేంద్రంలో మాక్‌పోలింగ్ అనంతరం ఆయా ఓట్లను క్లియర్ చేసే బటన్‌ను నొక్కకపోవడంతో ఎన్నికల నిర్వహణను కొద్దిసేపు నిలుపుదల చేసి క్లియరింగ్ చేసిన తరువాత కొనసాగించారు. యడ్లపాడు మండల తహసీల్దార్, సహాయ ఎన్నికల అధికారి మొహ మ్మద్ అష్రిఫున్నీసా బేగం మండలంలోని బోయపాలెం -80, యడ్లపాడు -93, జగ్గాపురం -104, 105, జాలాది -106,107 పోలింగ్ కేంద్రాలను పరిశీలించింది. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని యంత్రాలు పని చేయకుంటే సత్వరమే సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. పోలింగ్ కేంద్రంలోకి ఒకేమారు ఎక్కువమంది పంపించకుండా పోలీసులు చూడాలని సూచించారు. యడ్లపాడు గ్రామంలోని 93వ పోలింగ్ బూత్‌లో టీడీపీ ఏజెంట్ వచ్చి పదేపదే ఓటర్లకు తమ పార్టీకి ఓటేయ్యాలని చెప్పడంతో బూత్‌లోని ఏజెంట్ చెప్పవద్దని వాదన గొడవకు దారితీసి కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సాయంత్రం మళ్లీ మరో రెండుసార్లు ఇలాగే గొడవకు రాజుకుంది. జగ్గాపురం గ్రామంలో ముద్దన సాంబయ్య పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకుని ఇంటికి వెళ్లి అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా మృతి చెందాడు.



గణపవరంలో ఓటేసేందుకు వీల్‌చైర్‌లో వస్తున్న వృద్ధుడు



గణపవరంలో ఓట్ వేసేందుకు వృద్ధురాలిని తీసుకొస్తున్న యువకుడు



చిలకలూరిపేట శారదా జెడ్పీ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో వేచి ఉన్న మహిళలు



ఉన్నవ జెడ్పీ హైస్కూల్‌లో బారులుదీరిన ఓటర్లు



యడ్లపాడు లూథరన్ హైస్కూల్‌లో భారీగా తరలివచ్చిన ఓటర్లు

**నాదెండ్లలో...**

నాదెండ్ల: రెండు మూడు గ్రామాల్లో మినహా సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుహక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారు. కొన్ని గ్రామాల్లో ఉదయం 7 గంటలకు ప్రారంభం కావల్సిన ఈవీఎంలు మొరాయించటంతో గంట నుండి రెండు గంటల పాటూ ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. దీంతో ఓటర్లు గ్రామాల్లోని పోలింగ్‌బూత్ వద్ద భారీ సంఖ్యలో నిలబడాల్సి వచ్చింది. సంకురాత్రిపాడు, సాతులూరు గ్రామాల్లో భారీగా ఓటర్లు క్యూ లైన్లలో నిల్చున్నారు. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసే సమయంలో కూడా సంకురాత్రిపాడులో బారులు తీరారు. సుమారు 75–80 శాతం వరకూ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మండల పరిధిలో 57 పోలింగ్ బూత్‌ల్లో 53,169 మంది ఓటర్లు ఉన్నారు.

# వినుకొండలో బారులు తీరిన ఓటర్లు

- జంగాలపల్లి, రిగ్గింగ్ చేసేందుకు విఫలయత్నం
- రెడ్డికొత్తూరులో జెడ్పీటీసీ అనుచరుల వీరంగం



ఇనిమెళ్లలో ఓట్లు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

వినుకొండ(నూజెండ్ల): వినుకొండలో సార్వత్రిక ఎన్నికలు చెదురుముదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 6 గంటలనుంచి ఓటర్లు ఎన్నికల బూత్‌ల వద్ద మహిళలు బారుతు తీరారు. సాయంత్రం 5 గంటల సమయానికి 72.58 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. వినుకొండ పట్టణంలోని పెద్దబోరింగ్ సెంటరు, ఎస్‌ఎస్సీకాలనీ, జూనియర్ కళాశాల, లయోలా పాఠశాలలవద్ద ఓటర్లు భారీ సంఖ్యంలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం తరువాత మహిళా ఓటర్లు భారీగా ఓట్లు వేశారు. వినుకొండ రూరల్ మండలం తిమ్మాయపాలెం,



వృద్ధుడిని పోలింగ్ కేంద్రానికి ఎత్తుకొని తీసుకొని వస్తున్న కుటుంబ సభ్యులు

పోలింగ్‌కేంద్రంలో ఈవిఎమ్‌లు మొరాయించడంతో పోలింగ్ గంట లేటుగా ప్రారంభమైయింది.

**టిడిపి నాయకుల విఫలయత్నం:**

ముందస్తు ప్రణాకల్లో భాగంగా గ్రామాలల్లో గొడవలు సృష్టించి ఓటింగ్ ను అడ్డుకునేందకు టిడిపి నాయకులు విఫల యత్నం చేశారు. మాజీ ఎమ్మెల్యేలు జి.వి ఆంజనేయులు. మక్కెన మల్లికార్జున రావులు తనఅనుచరులతో కొన్ని గ్రామాలల్లో రిగ్గింగ్ చేయాలని ఉద్యేశ్యంతో అలజడులు సృష్టించారు. నూజెండ్ల మండలం జంగాలపల్లి గ్రామంలో ఎస్సీకాలనీ వాసులను టీడీపీ నాయకులు ఓట్ల వేయనీయకుండా అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలింగ్ కేంద్రంలో వివిపాడ్ విరిగిపోవటంతో పోలింగ్ నిలచిపోయింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గ్రామానికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్నారు. ఇలాంటి చర్యలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. మాజీ ఎమ్మెల్యే పోలింగ్ కేంద్రం వద్ద ఉండి ఇలాంటి చర్యలుకు పాల్పడటం ఏమిటని అధికారులకు తెలియజేశారు. అలాగే రిగ్గింగ్ జరిగిందనే వార్తలు రావడంతో కాలనీ వాసులు మరలా రీపోలింగ్ జరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం మరో వీవీప్యాడ్ అందుబాటులోకి తెచ్చి పోలింగ్ నిర్వహించారు.

నూజెండ్లమండలం చెరుకుంపాలెం పంచాయతీ పరిధిలోని రెడ్డికొత్తూరు గ్రామంలో పోలింగ్ బూత్‌నెం 252లో చెరుకుంపాలెం గారమానికి చెందిన జెడ్పీటిసి జెడ్డారామయ్య తన అనుచరులతో పోలింగ్ బూత్‌వద్ద రాళ్లదాడి చేశారు. దీంతో గ్రామస్తులు తిరగబడ్డారు.ఈఘటనలో జెడ్పీటీసీ కారు ధ్వంసమైంది. అనంతరం చుట్టు ప్రక్క గ్రామాల నుంచి టీడీపీ నాయకలు గ్రామంలోకి చేరుకుని పోలింగ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టి పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించారు. మొత్తంమీద చిన్న సంఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

**శావల్యాపురంలో 88 శాతం పోలింగ్**

శావల్యాపురం: మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో 34 పోలింగ్ కేంద్రాల్లో చిన్నపాటి గొడవలు, స్వల్ప వివాదాలు మధ్య పోలింగ్ ప్రశాంతంగా సోమవారం ముగిసింది. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో స్వచ్ఛందంగా వినియోగించుకున్నారు. 32,265 ఓటర్లు ఉండగా, 88 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ సమయం సాయంత్రం 6గంటల వరకు ఉండటంతో పోలింగ్ శాతం సాయంత్రం నుంచి పెరిగింది. వృద్ధులను సైతం పోలింగ్ కేంద్రాలకు తీసుకొని వచ్చి ఓట్లు వేయించారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువతీ, యువకులు తమ హక్కును ఆనందగా వినియోగించుకున్నారు. మండలంలోని వేల్పూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు తన కటుంబ సభ్యులు అందరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ఈపూరులో..**

ఈపూరు: మండలంలో సార్వత్రిక ఎన్నికలు చిన్న చిన్న ఘటనలు మినహా ప్రశాంతంగా జరిగాయి. ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుని ఓట్లు వేసేందుకు బారులు తీరారు. సాయంత్రం 5 గంటలకు వరకు మండలంలో 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

**బొల్లాపల్లిలో ..**

బొల్లాపల్లి: చిన్న సంఘటనలు మినహా బొల్లాపల్లి మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుని ఓట్లు వేసేందుకు బారులుతీరారు. ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకున్నారు. మండలంలోని గుట్లపల్లి, జయంతి రామపురం గ్రామాల్లో స్వల్ప ఘర్షణలు జరిగాయి.



వినుకొండలో ఓట్లు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు మహిళలు



కొత్తపేటలో పోలింగ్ కేంద్రానికి ఓటువేసేందుకు వస్తున్న వృద్ధుడు



పోలింగ్ కేంద్రం వద్ద బారుల తీరిన ఓటర్లు



వీల్ చైర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధుడు



మూగచింతలపాలెంలో బారులు తీరిన ఓటర్లు